17వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

## ఎన్టీఆర్ - కృష్ణా

ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు 8



మందకృష్ణ మాదిగ పోరాట పటిమ

## చాలా గొప్పది

- జాతి భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు
- మందకృష్ణ మాదిగకి, ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి అభినందనలు తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని

2

ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ



పేదల అపర సంజీవని

## సిలికానాంధ్ర

**కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యం రంగాలకు పెద్దపీట**

**ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**మొవ్వ మేజర్ న్యూస్ :** నాట్యక్షేత్రం కూచిపూడిలో గల సిలికానాంధ్ర రవి ప్రకాష్ సంజీవని వైద్యాలయం పేదల పాలిట అపర సంజీవనిగా నిలుస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం సంజీవని వైద్యాలయంలో ధన్వంతరి వార్డును మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు అందిస్తున్న సిలికాన్ ఆంధ్ర సంజీవని వైద్యశాల నిర్వాహకులు ఎంతో మిగతా 2లో...

# గుడివాడలో ఎంపీకి ఘన స్వాగతం



- ఈ ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి
- తెలుగుదేశం - జనసేనా కాంబినేషన్ బ్రహ్మాండం
- ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- ఎంపీ వల్లభనేని బాలశౌరి
- గుడివాడ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దాం
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి గుడివాడ వచ్చిన ఎంపీ వల్లభనేని బాలశౌరికి ప్రజా వేదిక టీడీపీ కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రాములను సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ సర్పంచ్‌లు శాలువాలు వేసి, నోట్ పుస్తకాలను అందజేస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనసేనా టీడీపీ కలిసి బీజేపీతో చేసిన ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. గుడివాడలో 53వేల మెజార్టీతో రాము గెలిచారంటే సామాన్యమైన విషయం కాదన్నారు. డిల్లీలో ప్రధాని మోడీని కలిసినప్పుడు ఏపీలో ఎన్నికలు ఏవిధంగా జరిగాయో వివరించినట్లు బాలశౌరి తెలిపారు. తెలుగుదేశం జనసేనా కాంబినేషన్ బ్రహ్మాండమన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా విజయం మనదే అనేలా పనిచెయ్యాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా మిగతా 2లో

## భూసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి భూ సమస్యలకు సంబంధించిన అంశా లపై రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూములకు నష్టపరిహారం చెల్లింపు, ల్యాండ్ అలినేషన్, 22ఏ భూముల తొలగింపు, గన్నవరం ఎయిర్పోర్ట్, మచిలీపట్నం పోర్టు, భారత సాల్ట్, మల్లవల్లి పారిశ్రామిక వాడల భూసేకరణ, సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మిగతా 2లో...

## అత్యుత్తమ విద్యా బోధనను అందించాలి



**గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరింత ఉత్తమ ఫలితాలను సాధించండి**

**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** గిరిజన ఆశ్రమ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధనను అందించి రానున్న విద్యా సంవత్సరంలో నూరు శాతం ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలని ఎ.కొండూరు గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సూచించారు. ఎ.కొండూరు పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు శనివారం మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## మందకృష్ణ మాదిగ పోరాట పటిమ చాలా గొప్పది

### జాతి భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు

### మందకృష్ణ మాదిగకి, ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి అభినందనలు తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకత్వం విజయవాడ, గురునానక్ కాలనీలో ఆయన ఆఫీస్‌లో కలిసి శాలువా కప్పి, పూల గుచ్చం అందజేసి మందకృష్ణ మాదిగ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అను కూలంగా తీర్పునివ్వడం వెనుక 30 ఏళ్లుగా వర్గీకరణ ప్రధాన లక్ష్యంగా, 100 తరాల తన జాతి భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు, జైలు జీవితాలు అనుభవించి పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ పోరాట పటిమ చాలా గొప్పదని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకత్వం మొత్తం సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్టీఆర్ జిల్లాలో ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి ఎప్పుడు ఆయన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సొంగ సంజయ్ వర్మ, ముని, జిల్లా సురేష్, పేరెల్లి ప్రభు కుమార్, బన్నీ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల అపర సంజీవని

# సిలికానాంధ్ర

అభినందనీయులని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో సకల సౌకర్యాలు కలిగిన వైద్యాలయం ఉండటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం




అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యం రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. పేదలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో మెలగాల అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిభట్ల ఆనంద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీతాబాయి ప్రముఖ జర్నలిస్ట్ రవి ప్రకాష్ పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు టిడిపి నేతలు పాల్గొన్నారు.



# గుడివాడలో ఎంపీకి ఘన స్వాగతం





(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తామని ఎంపీ బాలసౌరి అన్నారు. ఎమ్మెల్యే రాముతో కలిసి గుడివాడలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన అన్నారు. కోటి రూపాయల కేంద్ర సీఎస్ఆర్ నిధులతో టిడ్కో కాలనిలో కమ్యూనిటీ హాల్ నిర్వహిస్తామని, అలాగే అండర్ రైల్వే బ్రిడ్జి, కంకిపాడు రోడ్డు అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాదని ఎంపీ బాలశౌరి సమావేశంలో అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మంచి వ్యక్తి సమర్ధవంతుడైన బాలశౌరి మనకు ఎంపీగా ఉండటం సంతోషకరమన్నారు. ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యేగ నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ రాము ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి గుడివాడ వచ్చిన సోదరుడు బాలశౌరికు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడలో ఇప్పటివరకు జరిగిన కొద్దిపాటి అభివృద్ధి ఎంపీ బాలశౌరి కృషి ఫలితమేనని రాము అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన సహకారంతో కేంద్ర నిధులతో గుడివాడలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షత వహించారు.... మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ,బీజేపీ ఇంచార్జ్ దావులూరి సురెంద్రబాబు,నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దానేటీ సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, టీడీపీ యస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జిల్లా నాయకులు పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టీడీపీ – జనసేన – బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ విద్యా బోధనను అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ జి. సృజన, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. సునీతతో కలిసి పునరుద్ధరణ నియామకపు పత్రాలను కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ బోధనను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మెరుగు పరిచి ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ప్రతిభాపాటవాలను పరిగణలోనికి తీసుకుని ఏడాది పాటు వారి నియామకాన్ని పొడిగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారులను సభ్యులుగా నియమించి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ ఉపాధ్యాయుల పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిభగల ఎనిమిది మంది ఉపాధ్యాయుల నియామకాలను ఎ కొండూరు గిరిజన ఆశ్రయ పాఠశాలలో మరో ఏడాది పాటు పనిచేసేలా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న హిందీ స్కూల్ అసిస్టెంట్ యం. శరత్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ జి. బాబు



రావు, తెలుగు స్కూల్ అసిస్టెంట్ జి. అమలమ్మ, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ యం. శిరీష, బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ యం. చంద్రబాబు, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఎస్‌కె సైదా, సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ పి. పద్మజ, సెకండ్ గ్రేడ్ టీచర్ కె. రాజబాబుల సర్వీసును పొడిగిస్తూ మంజూరు పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు.

# భూసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యంగా కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివాదాస్పద భూసమస్యలను పరిష్కరించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. భూములకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో వాస్తవ హక్కుదారులను గుర్తించాలన్నారు. మచిలీపట్నం పోర్టు భూసేకరణకు సంబంధించిన 45 ఎకరాల అసైన్డ్ భూమి కోసం ఎల్ పి షెడ్యూల్డ్ వివరాలతో కూడిన రిప్రజెంటేషన్ సమర్పించాలని, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిబంధనలను పాటించాలని కలెక్టర్ పోర్టు అధికారులకు సూచించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎన్ని లేఔట్లకు భూపరిహారం చెల్లించారు, ఇంకా చెల్లించాల్సినవి, పరిహారం చెల్లింపునకు ఉన్న సమస్యల వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, భూ రికార్డులు సర్వే ఏడి మనీషా త్రిపాఠి, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, మచిలీపట్నం పోర్టు, గన్నవరం ఎయిర్‌పోర్ట్ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# మరోసారి రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న చంద్రబాబు

**రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి**

**అమ్మినేని జ్వాల ప్రసాద్**



**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో రైతులకు ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో ఉండేది. ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో నిరంతరంగా 9 గంటలు కరెంట్ పగలు పూట ఇస్తున్నారని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్ అన్నారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ గత టిడిపి హయాంలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన చంద్రబాబు మళ్లీ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమ కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.డ్రిప్ ఇరిగేషన్ బకాయిలు గత వైసిపి ప్రభుత్వంలో చెల్లించడం చేతకాకపోవడంతో 1160 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించారు. అలాగే మరో రెండు లక్షలు ఎకరాలలో డ్రిప్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ బిల్లుని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం దాన్ని నెరవేర్చుకుంది. గత ఐదేళ్లలో ప్రభుత్వ భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయన్న మంత్రి ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములను కబళించాలనే ఆలోచనతోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు జగన్ తెచ్చారన్నారు. కోర్టుల జోక్యమే లేకుండా టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పేరిట ఎవరైనా వ్యక్తిని నియమించేలా నిబంధనలు మార్చారని విమర్శించారు. అందుకే చట్టం రద్దుకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు.చట్టం రద్దుతో ప్రజలు మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలోని భూములన్నింటినీ కొట్టేయాలనే ఉద్దేశంతోనే జగన్ ఈ చట్టాన్ని తెచ్చారన్నారు. నీతిఆయోగ్ చెప్పలేని నిబంధనల్ని కూడా చట్టంలో చేర్చారని విమర్శించారు.ఈ చట్టం తీసుకురావడం చాలా సమస్యలకు దోహదం చేసిందని, ప్రజలను చైతన్యవంతులను చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎక్కడికక్కడ ఆందోళన చేశారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మింగేసే పరిస్థితి వచ్చేదని, ఇప్పటికే రాష్ట్రంలో భూ వివాదాలు పెరిగిపోయాయి.గత ఐదేళ్లలో చాలా అవకతవకలు జరిగాయని తెలిపారు. భూమి అనేది తరతరాలుగా వారసత్వం నుంచి వస్తుందని, ప్రభుత్వ ముద్ర వేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. వివాదాలు పరిష్కారం చేయకుండా మరింత పెంచుతున్నారని, చట్టాన్ని అమలులోకి తెస్తూ జారీచేసిన జీవో నం.512 రహస్యంగా దాచిపెట్టారని తెలిపారు.

## దేవాదాయ శాఖ అధికారులతో డీసీ సమీక్ష సమావేశం



**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విధినిర్వహణలో అల సత్వం వహించ కుండా దేవాలయాల ఆస్తులు పరిరక్ష ణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు డిప్యూటీ కమిషనర్ విజయ రాజు పేర్కొన్నారు. నందిగాం పట్నం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో నంది గామ డివిజన్ స్థాయి దేవాదాయ శాఖ అధికారులతో ఇండోమెంట్ డిసి విజ యరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. నందిగామ డివిజన్ దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో దేవాలయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆలయాలకు సంబంధించిన భూములు స్థలాలు వివరాలతో పాటు ఆక్రమణకు గురైన భూములు పైన భూముల కౌలు వేలం పాటలు పలు అంశాల కు సంబంధించిన రికార్డుల వివరాలపై ఈవోలతో డీసీ విజయరాజు పరిశీలించి తగు చూచనలు చేశారు.

## 50మందికి పైగా విద్యార్థుల రక్తదానం




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వి ఆర్కి నగర్, చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. విజయవాడకు చెందిన చిగురుపాటి మంజువాణి.. వరప్రసాద్ లయన్స్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు రక్త సేకరణ చేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ (బ్లడ్ క్యాంప్స్) టి.సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. వివేకానంద విద్యార్థులు పెద్దఎత్తున రక్తదానం చేసి అభినందనలు అందుకున్నారు. శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ప్రారంభించగా, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రమేష్బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి వెంకట వరప్రసాద్, నర్రా సాయిబాబు, మోపిదేవి వెంకటేశ్వరరావు, కొల్లిపర మధు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజుల అశ్వినీకుమార్, బీడీఆర్, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కస్తూరి విజయ్, చేతన్ తదితరులు పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.



## ఎంపీ చిన్నికి ఎమ్మెల్యే సౌమ్య జన్మదిన శుభాకాంక్షలు

**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** విజయవాడలోని గురునానక్ కాలనీ ఎంపీ కార్యాలయంలో శనివారం నందిగామ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో కలసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) పుట్టినరోజు సందర్భంగా శాసనసభ్యులు తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాకాని వెంకటరత్నంకు వీరస్వామి నివాళులు



**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు కాకాని వెంకటరత్నం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నందిగామ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయుకులు గర్మిడి సురేష్ వేల్పుల బిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్లో బుజ్జికి పెన్షన్ అందజేత



**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విజయవాడ డాక్టర్ వైవి రావు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న 3వ వార్డు నివాసిని ఉప్పుతోళ్ళ బుజ్జికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ రూ.4000ను వార్డు ఇన్చార్జి షేక్ ఇమాం జాని,97వ బూత్ ఇన్చార్జి షేక్ రహీం,వార్డు సచివాలయం కృష్ణ నాయక్ లు అందజేశారు. హాస్పటల్లో తనకు పెన్షన్ అందజేసినందుకు గాను బుజ్జి సంతోషం వ్యక్తం చేశాడు.



## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం

**కంచికచర్ల ఆగస్టు 3 మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రాజమండ్రి వై జంక్షన్ ఈ ఎన్ వి కన్వెన్షన్ హాల్లో మాజీ ఎంపీ జి హర్ష కుమార్ ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మాల సంఘాలు పాల్గొన్నట్లు కంచికచర్లకు చెందిన జై భీమ్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి జోజి మేరీ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ హర్ష కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వలన మాలలకు ద్రోహం జరుగుతుందని దీన్ని అందరం కలిసికట్టుగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సేవా. నాగ జగన్ బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతామని అన్నారు. జోజి మేరీ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మాల సంఘాలు, మహిళా సభ్యులు అందరూ కలిసి ఏ పోరాటానికి అయినా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పైడేశ్వరరావు, కమ్మగంటి సాగర్, అర్జ.రాజు, మీసాల జ్ఞాన సుందరి,గుడిబండ్ల ఈశ్వరి,యాదాల సంధ్య, మరికొందరు సభ్యులు పాల్గొన్నారు.

## విక్కుర్తి ఆర్థిక సాయం



**కోదూరు, మేజర్ న్యూస్ :** డయాబెటిక్స్ వ్యాధితో బాధపడుతున్న కోదూరు మండలం హంసలదీవి గ్రామానికి చెందిన తమ నాంచారయ్య కాలుకి సర్జరీ నిమిత్తం విక్కుర్తి శ్రీనివాస్ 10,000 ఆర్థిక సాయం అందించారు. నాంచారయ్య కాలు నడవలేకపోవడం వల్ల కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది.. ఈ విషయాన్ని విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేసారు.. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, రేపల్లె ప్రతాప్ చంద్ర, పున్నయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హై స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు




**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు ప్రకారం, నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, నందిగామ జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం నాడు " మంచి స్పర్శ - చెడు స్పర్శ" పై పిల్లలుకు అవగాహన కల్పించేందుకు, న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి.ఎం రేష్మా పాల్గొని, ఆడపిల్లలను, ఎవరైనా తాకరాని భాగాలను తాకకూడదు అని, పిల్లలను ఏ విధంగా అయినా ఇబ్బంది కలిగించే, పనులను ఎవరైనా చేసిన, వారిపై తక్షణమే ఫిర్యాదు ఇవ్వాలని, 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను లైంగిక వేధింపులకు గురి చేస్తే, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేస్తారని, 12 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను అత్యాచారం చేస్తే, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వారికి మరణ శిక్ష 2012 ఫోక్సోచట్టం ద్వారా విధిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, ఉపాధ్యక్షులు కురగంటి కృష్ణంరాజు, గుర్రాల వెంకటరత్నం, కొమ్మినేని మౌళేశ్వరరావు, షేక్ ఆజాద్, వేల్పుల ప్రభాకర్ రావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేయూతతో గిరిజనులకు సొంతింటి కల నేరవేరింది

## జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : గిరిజన లబ్దిదారులు ఇళ్ళ కేటాయింపులో చెల్లించాల్సిన వాటాను ప్రభుత్వమే చెల్లించి సొంతింటి కలను నేరవేర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. జెఎన్ఎన్‌యుఆర్‌యం పథకం కింద ఇంటిని కేటాయించేందుకు లబ్దిదారులు చెల్లించాల్సిన వాటా కింద గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని శనివారం కలెక్టర్ జి. సృజన, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీతలు కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్‌సింగ్ నగర్ సమీపంలో నివాసం ఉంటున్న గిరిజన సామాజికవర్గం (ఎరుకుల)కు చెందిన ట్రాన్స్‌జెండర్ పాలపర్తి గౌరి, విభిన్నప్రతిభావంతురాలు మిండ్యాల మరియమ్మలకు ప్రభుత్వం జెఎన్ఎన్‌యుఆర్‌యం పథకం కింద రాజరాజేశ్వరిపేటలో ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. దయనీయ ఆర్థిక పరిస్థితి ఉన్న లబ్దిదారులు గృహాలను పొందేందుకు లబ్దిదారుల వాటా కింద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ఉన్నామని ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్దిదారుల పరిస్థితిని గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కరికి 66 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి గృహ నిర్మాణాన్ని చేయడం జరిగిందని ఆమె తెలిపారు. లబ్దిదారులు చెల్లించాల్సిన వాటా కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నేరుగా నగరపాలక సంస్థకు చెల్లించి రాజరాజేశ్వరిపేటలో గృహాన్ని కేటాయించి సొంత ఇంటి కలను నేరవేర్చినట్లు జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు.



## పొగత్రాగుట ఆరోగ్యానికి హానికరం



కృత్తివెన్ను ఆగస్టు 3 మేజర్ న్యూస్ : టుబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ వారి ఆదేశానుసారం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం లో పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగతాగడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు పొగాకు వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్, టోఫీ టీం లీడర్ జిల్లా రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు,మురళీ కృష్ణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంపీ కేశినేని జన్మదిన వేడుకలు



కంచికచర్ల ఆగస్టు 3 మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మండల దేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కోగంటి బాబు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికై పాటుపడుతున్న ఏకైక నాయకుడు ఎంపీ కేసినేని శివనాద్ అని అన్నారు. అనంతరం కేకు, స్వీట్లు అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకులు గుత్త రత్నం,మండల పార్టీ ఉపాధ్యక్షులు,పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్, వేమకిషోర్, షేక్ జానీ,అనుమోలు వాసు,గుత్తా రమేష్, బుద్ది సూర్య ప్రకాష్,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నలనాగుల అరుణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావాత్ సైదులు, విజయవాడ పార్లమెంటరీ ఎస్టీ సెల్ నిర్వాహక కార్యదర్శి బాణావత్ సుధాకర్, తోట మల్లికార్జున రావు, చలవాది నాగేశ్వరరావు,కొల్లి కొండ్ల మోహన్, కోపూరిఫణి, ఓర్సు రాజేష్, షేక్ మస్తాన్, మున్ని, పఠాన్ బాజి ఖాన్, బుద్ది సురేష్, చంద్రకళ, బుద్ది చిన్న, కేబుల్ ప్రసాద్, కోనేటి మాధవ, గడుపుడి వెంకట్రావు, బాలయ్య తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు నేత వల్లపు బాబురావు విగ్రహ ప్రతిష్ట



కృత్తివెన్ను ఆగస్టు 3 మేజర్ న్యూస్ : వైఎస్ఆర్‌పి రైతు భరోసా సలహా మండలి చైర్మన్ వల్లపు బాబురావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ జడ్పీటీసీ మైల రత్నకుమారి, స్థానిక సర్పంచ్ నాగిడి నాగార్జున, ప్రముఖ న్యాయవాది యాళ్ల శ్యాంబాబు, దళిత సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు బాబురావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా, దళితుల సమస్యలపై సత్వరమే స్పందించి ఎన్నో పరిష్కారాలు చూపించిన మంచి నాయకుడని కొనియాడారు. మండలంలో నీటి సంస్కరణలో ఏ పార్టీ అధికారంలో ఉన్న రైతులు కోసం పోరాడే తత్వమున్న నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉదయం 8 గం॥ల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం (నేడు) ఉదయం 8 గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించబడును. ప్రజలందరూ తమ తమ సమస్యలను ఒక అర్జీ రూపంలో రాసి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కి తెలుపగలరని మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతనంగా ధన్వంతరి వార్డు ప్రారంభం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణాజిల్లా కూచిపూడిలో సంజీవిని వైద్యాలయంలో నూతనంగా ధన్వంతరి వార్డు ప్రారంభమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కృష్ణాజిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు.

## పేదలందరికీ పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

### హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు

### ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి ఆదేశం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేనని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మచిలీపట్నంలోని నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం. ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు అందించాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : తల్లి పాలతో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన బిడ్డలుగా ఎదుగుతారని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పి శేషుకుమారి సూచించారు. శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సీతాయలంక అంగనవాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలు పట్టడం ద్వారా ఇమ్యూనిటీ పెరగడంతో పాటు శిశు మరణాలు కూడా నివారించవచ్చు అన్నారు. తల్లిపాలు కాకుండా గేదె పాలు పట్టడం ద్వారా ఓబిసిటి పెరిగి రోగాలకు దారితీస్తాయన్నారు. ఒక్కచుక్క అయిన తల్లిపాలు ఎంతో శ్రేష్టం అని ఆ విధంగా తల్లులు కూడా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా బిడ్డలకు కావాల్సిన పాలు లభిస్తాయన్నారు. అందుల్లో ముఖ్యంగా పప్పుదినుసులు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని, వాటి ద్వారా విటమిన్స్, మినరల్స్ లభిస్తాయన్నారు. అదే విధంగా పాలు, గుడ్లు, చేపలు, మాంసం కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా టీకాలు వేసే కార్యక్రమం కూడా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త ఎన్ ప్రేమలత, ఎం.ఎల్.హెచ్.ఓ ఎం ప్రియాంక, ఏ.ఎన్.ఎం అరుణ, ఆశావర్కర్లు విజయ, ఆదిలక్ష్మీ, లక్ష్మీ నరసింహ, వెంకట లక్ష్మీ లతో పాటు తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవస్థకు పాడిపంటలే పట్టు కొమ్మలు




అవనిగడ్డ మేజర్ న్యూస్ : గ్రామీణ వ్యవస్థకు పాడిపంటలే పట్టు కొమ్మలని నియోజకవర్గ యువనాయకులు ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ తనయుడు వెంకట్రామ్ అన్నారు. అవనిగడ్డ పంచాయితీ సివారు కొత్తపేట రామకోటిపురం గ్రామాల్లో శనివారం పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని వెంకట్రామ్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, రైతు అవగాహన సదస్సు కార్యక్రమానికి మండలి రాజా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందచేశారు. పశుసంవర్ధన శాఖ అధికారులు అవనిగడ్డ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాణు, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు పటిష్టమైన చర్యలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దోమ కాటు వల్ల కలుగు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలను అరికట్టేందుకు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, శనివారం సాయంత్రం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్లో ప్రజా ఆరోగ్య విభాగం పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రజలను జ్వరాల బారిన పడకుండా ఆటో ఫకింగ్, హ్యాండ్ ఫాగింగ్ చేశారు. కేదారేశ్వరపేట, ఫైజర్ పేట, ఆంజనేయ వాగు, బాంబే కాలనీ (ఎ,బి,హెచ్ బ్లాకులు), రాజీవ్ నగర్, ద్వారక నగర్,నల్లగేట్ సెంటర్, శివశంకర పురం, హరినాధపురం, చౌదరి పేట, భ్రమరాంబపురం, గాయత్రి నగర్, పటమట, ఫన్ టైమ్స్ క్లబ్ రోడ్, కోనేరు వారి స్ట్రీట్, జెడి నగర్,లక్ష్మీపతి కాలనీ, అయ్యప్ప నగర్ సిరీస్ రోడ్ ధనికుల వారి వీధి కరివేపాకు స్ట్రీట్, బావాజీపేట శ్రీనగర్ కాలనీ, సత్యనారాయణపురం,బ్రాహ్మణ స్ట్రీట్,ఆర్ఆర్ అప్పారావు స్ట్రీట్, తారాపేట, బి ఆర్ పి క్రాస్ రోడ్,లో ఆటో ఫాగింగ్, ఇతర ప్రాంతాలలో హ్యాండ్ ఫాగింగ్ చేసి దోమలను నియంత్రించారు. ఒకవైపు దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలకు కూడా అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడేగా మార్చేందుకు విజయవాడ నగర పరిధిలో ఉన్న 64 డివిజన్లో కూడా హెల్త్ సెక్రటరీలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి, ఇంటి పరిసరాల్లో వాళ్ళకి తెలియకుండానే ఉన్న నీటి నిల్వలను చూపించి దోమల లార్వాకు ఆస్కారం ఉండే అవకాశాలు ఉంటాయని ప్రజల్లో అవగాహన కల్పించి, నీటి నిలువలను పారవేసి, ఇటువంటి కార్యక్రమాలను ప్రతి శుక్రవారం ఎవరింట్లో వాళ్ళు చేసుకుంటే, దోమలను నియంత్రించవచ్చని తద్వారా దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలు నుండి ప్రజలు కాపాడుకోవచ్చని తెలుపుతున్నారు.



## ఘనంగా ఎంపీ శివనాథ్ జన్మదిన వేడుకలు

**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాద్ జన్మదిన వేడుకలు నందిగామ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో టిడిపి శ్రేణులు కేశినేని శివనాద్ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు శనివారం జగ్గయ్యపేట నందిగామ ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, టిడిపి నాయకులు శ్రీరామ్ చిన్నబాబు, మాజీ ఎంపీపీ, మన్నే కళావతి, మండల అధ్యక్ష కార్యదర్శులు వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరావు, చెరుకూరు హైమారావు, గాడి పర్తి శ్రీనివాసరావు, వినయ్, పలు గ్రామాల నాయకులు విజయవాడలో ఎంపీ కేసినేని శివనాద్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకును కట్ చేసి శాలువా పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, ఉప్పు కొండూరు గురు ప్రసాద్ పల్లె కంటి ప్రభుదాసు అప్పారావు శేషగిరిరావు వేల్పుల బిక్షాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు చల్లపల్లి విద్యార్థులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు చల్లపల్లి పవన్ తైక్వాండో.. జిమ్ సెంటర్ విద్యార్థులు ఎ.కార్తికేయ, ఎ.హేమరాజు, వై. అఖిల్, టి.శివబాలాజీలు ఎంపికయ్యారు. విజయవాడ లయోలా కళాశాలలో జరిగిన అండర్ -14, అండర్- 11 జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు బంగారు పతకాలు సాధించి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొననున్నట్లు కోచ్ కందుల పవన్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలనీ, స్వీయరక్షణ పద్ధతులపై దృష్టి సారించే యుద్ధ కళ తైక్వాండోలో ప్రతిభ చూపటం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో యన్నం వెంకటేశ్వరరావు ఉన్నారు.

## వేగవంతంగా కాలువల అభివృద్ధి పనులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో నియోజకవర్గంలో పంట కాలువల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కోడూరు మండల పరిధిలోని నార్త్ ఛానల్ విశ్వనాథపల్లి నుండి గాబ వెళ్లే ఆరో నెంబర్ పంట కాలవ పూడికతీత పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. పిట్టల్లంక, బదేవారిపాలెం, విశ్వనాథపల్లి రైతులు కలిసి జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య ఆధ్వర్యంలో ఈ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును గంగయ్య ఎమ్మెల్యేకు వివరించారు. గత ప్రభుత్వం కాలువను అభివృద్ధి చేయకపోవటంతో సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ పనులను జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖరరావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పూతబోయిన కరుణకుమార్, లయన్స్ క్లబ్ కోడూరు - దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, జనసేన నేతలు తోట దామోదరరావు, కోలా వెంకటేశ్వరరావు, మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, దాసరి నాంచారయ్య, పరిశె నాగమల్లేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.



## బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం చెరువులకు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్ కుమార్, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఇన్చార్జి కార్యదర్శి పిపి. మాధవేంద్రరావు వేలంపాటలు నిర్వహించారు. లక్ష్మీపురం, రామానగరం, చింతలమడ, నూకలవారిపాలెం గ్రామాల్లోని 10 చేపల చెరువులకు పాటలు నిర్వహించగా, మొత్తంగా రూ.12.84 లక్షలకు పాటలు ఖరారయ్యాయి. గతంలో ఈ చెరువుల ద్వారా రూ.10.23 లక్షల ఆదాయం లభించింది. రజక చెరువు రూ.37,500లకు సొసైటీకి కేటాయించారు. మూడేళ్ల కాలానికి వేలంపాటలు జరిగాయి.

## లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన





**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గం కోడూరులోని శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో శనివారం లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ వారు 8వ జాబ్ డ్రైవ్ ను టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వారి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి మాట్లాడుతూ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ డ్రైవ్ కు విశేష స్పందన లభించినదని 76 మంది నిరుద్యోగ యువతీ యువకులు అవనిగడ్డ నియోజకవర్గ నలుమూలల నుంచి ఈ జాబ్ డ్రైవ్ లో పాల్గొనగా వీరిలో 38 మంది ఎంపికయ్యారని ఎంపికైన వారికి 45 రోజులు పాటు హైదరాబాదులో ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మేనేజర్ సునీల్, లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సభ్యులు బడే నాని, బండే జయ కిషోర్, మాచర్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మడిచర్లలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం మడిచర్ల గ్రామం ఎస్టీ కాలనీలోని అంగన్వాడి సెంటర్లో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింత తల్లులకు ఏఎన్ఎం డి రజిని, అంగనవాడి కార్యకర్తలు సిహెచ్ అరుణలత, టీ భాగ్యమ్మ, సిహెచ్ సుజాత, బి స్వాతి, గ్రామ సర్పంచి అజ్మీర శాంతమ్మ పాల్గొని తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలిపారు. తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం వలన ప్రేమ అనురాగాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని జన్మదిన వేడుకల్లో రెడ్డిగూడెం మండల టీడీపీ నాయకులు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని ) కార్యాలయంలో శనివారం జరిగిగిన ఎంపి చిన్ని న్నదిన వేడుకలలో రెడ్డిగూడెం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. రెడ్డిగూడెం మండల టిడిపి రథసారథి విజయబాబు, మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, బొమ్మలన కోటేశ్వరరావు, చేబ్రోలు రాజు.రామినేని వీరస్వామి నాయుడు, మోహన మురళి రెడ్డి, ఇశ్రాయేలు తదితర నాయకులు చిన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్నేహితుల దినోత్సవానికి నిర్వచనం చైల్డ్ హుడ్







**నిరుపేద విద్యార్థులను చదివించడమే లక్ష్యం**

**సేవా కార్యక్రమాలు, చలివేంద్రాలు ఏర్పాటు**

**విపత్తుల సమయంలో అభాగ్యులను ఆదుకోవడం**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్నేహితుల దినోత్సవానికి దివిసీమలో చైల్డ్‌హుడ్ గ్రూప్ సభ్యులు పలువురికి ఆదర్శనంగా నిలుసున్నారు. నేడు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివిసీమలో గత నాలుగు సంవత్సరాలుగా చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న వారి యొక్క లక్ష్యానికి సంబంధించి కొంత మేర తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఎక్కడో ఉద్యోగ, వ్యాపారంలో స్థిరపడి పుట్టిన ఊరి ఋణం తీర్చుకోవాలని ఒక చోటికి చేరిన చిన్ననాటి స్నేహితులు 37 సంవత్సరాల అనంతరం ఒక గ్రూపును వేదికగా చేసుకుని అంతా ఒక్కటై ఆ గ్రూపుకు చైల్డ్ హుడ్ గ్రూప్ అని నామకరణం చేసి స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ నిరు పేద విద్యార్థులను చదివించడమే లక్ష్యం అన్నారు. అసలు గ్రూపు ఏర్పడటానికి కారణం కరోనా 19 లో ప్రజలు పడ్డ ఇబ్బందులను గమనించి ప్రజలకు ఎదో చేయాలనే తపనతో ఏ గ్రామంలోనైనా 10 మందికి ఉపయోగపడేలా సేవలందించాలంటూ 16.10.2020 సంవత్సరంలో గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని సేవలందించేందుకు ముందుకు వచ్చారు. అవనిగడ్డలో నిరుపయోగంగా అపరకర్మశాల ఉందన్న విషయాన్ని తెలుసుకున్న గ్రూప్ సభ్యులు నిలువ నీడ లేని అద్దె గృహాల్లో నివసించేవారి కుటుంబాల్లో ఎవవైనా చనిపోతే ఈ అపరకర్మశాలను వినియోగించుకునేలా అన్నీ హంగులతో తీర్చి దిద్దారు. అవనిగడ్డ నుండి కొత్త పేటకు వెళ్ళే రహదారిలో ఉన్న ఈ అపరకర్మశాల ఎంతో మందికి ఈ రోజు ఉపయోగపడుతుంది అంటే చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యుల సహకారమే. 2021 ఏప్రిల్, మే నెలల్లో కరోనా సమయంలో ఇంటి నుండి బయటకి రాలేని పరిస్థితిలో దివిసీమలోని నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాలతో పాటు జిల్లాలోని గుడ్లవల్లేరు, తోట్లవల్లూరు, పెనమలూరు వంటి పలు ప్రాంతాలలో కరోనా నివారణకు మందులు, మాస్కులు ఆరు లక్షల రూపాయలకు పైబడి ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు అవనిగడ్డలో అదే సమయంలో ఉచితంగా గుడ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీకాకుళం మండలంలో యానాది కుటుంబంలో యజమాని పాము కాటుకు గురి కావడంతో వారికి ఆర్థిక సహాయం అందించడం, చల్లపల్లిలో మెండు దొరబాబు తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుమార్తె జాన్సీని ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాలు చల్లపల్లి క్రాంతి జూనియర్ కళాశాలలో చేర్చి ఆ విద్యార్థి చదువు పూర్తయ్యే వరకు బాధ్యతను చైల్డ్‌హుడ్ గ్రూప్ సభ్యులే తీసుకున్నారు. చల్లపల్లిలో గల రెండు వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు అందించారు. 2022 డిసెంబర్ 25 క్రిస్మస్‌ను పురస్కరించుకుని అవనిగడ్డ 7 వ వార్డు లోని చర్చిలో 400 మందికి కేక్ లు, పండ్లు, బిస్కట్‌లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 2023,2024 మార్చిలో అవనిగడ్డ కోర్టు సమీపంలో, పులిగడ్డ సర్కిల్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, లంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భక్తులకు పానకం పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ తరుణంలో అవనిగడ్డ 5 వ వార్డుకు చెందిన తుంగల సంగీత సిఐ చదువుతుండగా పుస్తకాల కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం, ఇంజనీరింగ్ చదువుతున్న మరో విద్యార్థికి ఫీజు చెల్లించడం, గ్రూప్‌లోని సభ్యులకు ఆర్థిక సహాయాలు అందించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ స్నేహితులు అంటే ఈ విధంగా ఉండాలి అనేలా కార్యక్రమాలు చేస్తున్నారు. చైల్డ్ హుడ్ గ్రూప్ చేస్తున్న కార్యక్రమాలను చూసి ముచ్చటపడిన మోపిదేవి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మత్తి సీతారామయ్య చైల్డ్ హుడ్ గ్రూపును అభినందిస్తూ తన నెల రోజుల పింఛనును గ్రూప్ అధ్యక్షులు అయిన మత్తి శ్రీనివాసరావుకు అందచేశారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను చైల్డ్‌హుడ్ గ్రూప్ అభినందిస్తూ ప్రోత్సాహ బహుమతులను అందించి చిరు సత్కారాలు చేశారు. మచ్చుకు కొన్ని మాత్రమే వివరించగా అనేక కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితిలో స్నేహితుల దినోత్సవాన్ని గుర్తుచేసుకుని మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామంలో కన్న కొడుకు అనారోగ్యంతో కళ్ళ ముందే చనిపోతే తలకొరివి పెట్టిన పామర్తి ఝాన్సీని పరామర్శించి ఆర్థిక సాయం చేసేందుకు మీకు మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ గ్రూప్ అధ్యక్షులుగా మత్తి శ్రీనివాసరావు, ఆంధ్ర ఎడ్మిన్‌గా దివి లీలా కృష్ణ, తెలంగాణా ఎడ్మిన్‌గా తులసీరావ్‌లు ఉంటూ కమిటీని ఏర్పాటు చేసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. మహాప్రస్తాన వాహనం కొనుగోలు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. 2024 డిసెంబర్ 31 లోపు వాహనం కొనుగోలు చేసి అవనిగడ్డ ప్రజలకు వినియోగంలోనికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం



**నూజివీడు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రస్తుతం అధికారుల్లో ఉన్న కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. నూజివీడు పట్టణంలోని సబ్ జైలులో వైసిపి నాయకులు, సానుభూతిపరులు ఉండడంతో వారిని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమై 60 రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి, సంపద సృష్టిపై దృష్టి సారించలేదన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఫిబ్రవరి 2003లో జరిగిన చిన్న గొడవను ఆసరా చేసుకుని అక్రమ కేసులు బనాయించి వైసిపి జెండా పట్టిన వారిని జైళ్లకు పంపే పనిలో ఉన్నారన్నారు. తమ పార్టీ కార్యాలయంపై టిడిపి నేతలు, తెలుగుదేశం పార్టీ గూండాలు దాడులు చేస్తే అడ్డుకున్నందుకు తమపై అక్రమ కేసులు బనాయించటం దారుణమన్నారు. ఈ కేసుకు సంబంధించి ముందు 7,8 మందిగా పేర్కొని, నేడు 71 మందిని అక్రమ కేసులో ఇరికించారని అన్నారు. కుట్రల కూటమి పాలన పూర్తిగా పైనున్న భగవంతుడు వీక్షిస్తున్నాడని, వారికి తగిన శాస్తి ఆ దేవుడే చెయ్యగలరని అన్నారు. పేర్ని నానితో పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## హాస్టల్ కు ఫ్యాన్లు ఏర్పాటు చేసిన మంత్రి పార్థసారథి

**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలోని శ్రీ మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయించారు. పుస్తకాలు పంపిణీ సందర్భంగా శుక్రవారం మంత్రి హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికలు చెప్పిన సమస్యలలో ప్రధానంగా ఫ్యాన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రహించిన మంత్రి తక్షణమే ఫ్యాన్లు అందించాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ తనిఖీ చేసి 24 గంటలు గడవకముందే బాలికల కష్టాలు తీర్చేందుకు ఫ్యాన్లు అందించడంతో బాలికలు, హాస్టల్ వార్డెన్ మంత్రి పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ వ్యాపారంపై పోరాటానికి అంతర్జాతీయ సహకారం తప్పనిసరి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆసియా సెక్యూరిటీ, యాంటీ కౌంటర్ ఫీటింగ్, ట్రేడ్ మార్క్ అండ్ బ్రాండ్ ప్రొటెక్షన్ పేరిట ఇటీవల నిర్వహించిన సదస్సులో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇల్లీసిట్ ట్రేడ్ ప్రివెన్షన్ హెడ్ రోడ్నీ వాన్ డోరెన్ మాట్లాడుతూ, ఈ ముప్పును అరికట్టేందుకు, కఠినమైన నియంత్రణ, చట్టాలను జారీ చేయడంతో పాటు అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం మూలస్తంభంగా ఉంటుందని అన్నారు. అక్రమ వ్యాపారం, నకిలీలకు వ్యతిరేకంగా పోరాటంలో సహకారం, ఐక్యత శక్తి అనే అంశంపై ఈ సదస్సు దృష్టి సారించింది. ప్రభుత్వం, బ్రాండ్‌లు, సమాజంపై అక్రమ వ్యాపారం చూపించే ప్రభావం గురించి చర్చించే బ్రాండ్ యజమానులు, నియంత్రకాలు, చట్టాన్ని జారీ చేసే ఏజెన్సీలు, ప్రభుత్వం, విధాన రూపకర్తలు, భద్రతా పరిష్కారాలను చూపించే నిపుణుల భాగస్వామ్యంతో ఈ సదస్సును నిర్వహించారు.

## త్రిపుల్ ఐటికి ఎంపికైన జ్యోతిశ్రీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** నడకుదురు పంచాయతీ శివారు నాదెళ్లవారిపాలెం గ్రామానికి చెందిన మేడేపల్లి జ్యోతిశ్రీ ఒంగోలు త్రిపుల్ ఐటికి ఎంపికైంది. పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్లో విద్యాభ్యాసం చేసిన జ్యోతిశ్రీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 561 మార్కులను సాధించి హైస్కూల్లో ప్రధమశ్రేణిలో నిలిచింది. త్రిపుల్ ఐటికి రెండవ విడతలో జరిగిన ఎంపికల్లో జ్యోతిశ్రీ ఎంపికైంది.

## రేపు అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

**నందిగామ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసిన శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 5వ తేదీ సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి సీతారామయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగే కుండీ కానుకల లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొన్నవచ్చునని ఈవో తెలిపారు.

## గత వైసీపీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం



**కోడూరు, మేజర్ న్యూస్:** కోడూరు మండలం మందపాకల ప్రధాన పంట కాలవ4వ నెంబర్ నుండి 5వ నెంబర్ వరకు మట్టి, గుర్రపుడెక్క, నాచుతో పూ డుకుపోయి ఉండటం వలన శనివారం ఇరిగేషన్ అధికారులు పూడికతీత పనులు ప్రారంభించడంతో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కూటమి నాయకులు వలన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పనిని చేయలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సహకారంతో నియోజవర్గంలోని అన్ని డ్రైనేజీలు పూడిక పనులు జరుగుతున్నాయని ఇదే మన ప్రభుత్వానికి రైతులు పట్ల ఉన్న చిత్తశుద్ధిని అన్నారు. అనంతరం కూటమి నాయకులు పనులు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, పిల్లి మల్లికార్జునరావు,ఉల్లి శేషగిరి, మేడ శివాజీ,బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, తుంగల రాజేష్ పోతుల నాగరాజు అప్పికట్ల రవీంద్రబాబు చిముటూరి చంద్రయ్య జరుగు సుధాకర్ అప్పికట్ల మల్లికార్జున రావు అప్పికట్ల సిలోన్ బాబు, ఇరిగేషన్ ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరత్నం జయంతి సందర్భంగా ఏసీ బహుకరణ





**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో శనివారం స్వర్గీయ కాకాని వెంకటరత్నం 124వ జయంతి సందర్భంగా వారి మనవడు కాకాని తరుణ్ తాతగారి యొక్క విశిష్ట సేవలు వాటి గుర్తుగా ఠాగూర్ గ్రంథాలయంకి ఏసీ బహుకరించారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పేద విద్యార్థులకు ఎంతో సేవ చేయొచ్చు అని ఆ విదంగా, నలుగురికి సహాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ గ్రంథాలయానికి ఒక ఏసీని కూడా బహుమతిగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నేలపూడి చిరంజీవి ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషనర్ ప్రెసిడెంట్, జడ్జిగారు, మరొక ముఖ్య అతిథి అక్కి పెద్ది వెంకటరమణ ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషనర్ కమిషన్ మెంబర్, జడ్జి, స్థానిక బీజేవైఎం నాయకులు నవీన్ భాను పాల్గొన్నారు. 25 సంవత్సరాల క్రితం ఠాగూర్ గ్రంథాలయంలో చదువుకోటానికి వచ్చినప్పుడు సామాన్య పరిస్థితులు ఉండేవని ఇప్పుడు ఎంత అభివృద్ధితో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతూ పేద విద్యార్థులు అందరూ కూడా ఉన్నత స్థాయికి చేరటానికి గ్రంథాలయ సంస్థ, సిబ్బంది ఎంతో కృషి చేయుచున్నారని దానిని మీరు అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని కోరారు. నేలపూడి చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ను కూడా శ్రద్ధగా చదివితే మంచి మార్కులు పొంది కాంపిటేటివ్ పరీక్షలలో విజయవంతం అవుతారని కోరారు. ఈ యొక్క గ్రంథాలయం ఎంత అధునాతన అధునాతనంగా తయారయ్యి పేద విద్యార్థులు ఎంతో మందికి ఉపయోగపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని స్వర్గీయ కాకాని వెంకటరత్నం జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కాకాని తరుణ్ మాట్లాడుతూ మా తాత పేరు మీద ఏర్పడిన ఈ గ్రంథాలయంలో రమాదేవి ఏసీలు కావాలని అడిగారని ప్రస్తుతం ఒక ఏసీ ని బహుకరిస్తున్నామని, తరువాత ఇంకా కావలసిన ఫర్నిచర్ ను కూడా సహాయం చేయగలమని వెంకటరత్నం పేరుతో ఉన్నటువంటి గ్రంథాలయం ఎంతోమందికి ఉపయోగపడుతున్నందుకు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఠాగూర్ గ్రంథాలయం సిబ్బంది, అధికారులు నిస్వార్ధంగా సేవ చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఏసీని బహుమతిగా ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు ఠాగూర్ గ్రంథాల అధికారిని కే రమాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి పనితీరును పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలతో కలిసిపోయి అన్ని విభాగాల పనితీరును పరిశీలించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య. ఐసీయూ విభాగంలో ఏసీలు పనిచేయక దుర్గంధం వెదజల్లుతున్న విషయాన్ని స్వయంగా పరిశీలించి అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పిన సిబ్బంది. వెంటనే ఏసీలను రిపేరు చేయించి రోగులకు అందుబాటులోనికి తీసుకురావాలని, శానిటైజేషన్ విషయంలో అశ్రద్ధ వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అన్ని సమయాల్లో అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య అధికారులను నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు.

# సకాలంలో నిత్యావసర సరుకులు అందించాలి





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎండియు ఆపరేటర్లు కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో కలసి జాయింట్ కలెక్టర్ నిధి మీనా శనివారం స్థానిక సింగ్ నగర్ వద్ద మొబైల్ డిస్పెర్సింగ్ వెహికల్ (ఎండియు) ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్‌కార్డు దారులకు నాణ్యమైన నిత్యావసర వస్తువులతో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా ఈ వ్యవస్థను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతీ నెల 17వ తేదీ లోగా ఎండియూ ఆపరేటర్లు వారి పరిధిలో రేషన్ పంపిణీ చేయడం పూర్తికావాలన్నారు. జిల్లా లో 374 ఎండియూ వాహనాల ద్వారా రేషన్ కార్డుదారులకు నిర్దేశించిన గడువు లోగా అందచేయాలన్నారు. ఇప్పటికే ఎండియు వాహనాలకు ఆయా కార్డుదారులతో మాప్పింగ్ నిర్వహించటం జరిగిందన్నారు. పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు పంపిణీని పర్యవేక్షించాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంపిణీ పూర్తికావాలని జాయింట్ కలెక్టర్ నిధి మీన స్పష్టం చేసారు.

### రైతు బజార్లో బియ్యం కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలించిన జేసీ నిధి మీనా

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరల్లో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందవచ్చు నన్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ. 181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ. 150కే అందుబాటులో ఉంచామని, కిలో బియ్యం (స్టీమ్డ్-బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ. 55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ. 48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి-బీపీటీ/సోనా మసూరి) రూ. 52.40 ఉండగా.. ప్రత్యేక కౌంటర్లలో రూ. 47కే లభిస్తుందని అన్నారు. ప్రజలు ఈ కౌంటర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. పరిశీలనలో జేసీతో పాటు డీఎస్ఓ యం. మోహన్ బాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కోటేశ్వరరావు ఉన్నారు.




## స్పోర్ట్స్ టూరిజంలో ఆస్ట్రేలియాలో శిక్షణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్పోర్ట్స్ టూరిజంలో వందమంది విద్యార్థులకు ఆస్ట్రేలియాలో శిక్షణకు అవకాశం కల్పించినట్లు హాప్ ఆన్ కంగారు సంస్థ ఫౌండర్ హరీష్ బీసం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో వస్తున్న విపరీతమైన మార్పుల నేపథ్యంలో విద్యార్థులకు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రియల్ మాడ్రిడ్ స్పోర్ట్స్ క్లబ్, కార్లోస్ ఆల్కరాజ్ క్లబ్, క్రికెట్ విక్టోరియా, మల్బోర్న్ యూనివర్సిటీల సహకారంతో ఆస్ట్రేలియాలో భారతదేశానికి చెందిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారన్నారు. మానసికంగా శారీరకంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆస్ట్రేలియాకు చెందిన హాప్ ఆన్ కంగారు సంస్థ ఫౌండర్ హరీష్ బీసం ఒక యూనిక్ కాన్సెప్ట్ తో ముందుకు వచ్చారన్నారు. దీనివల్ల పిల్లల్లో ఒక మంచి పాజిటివ్ ఆలోచన వస్తుందని, స్పోర్ట్స్ టూరిజం, మెల్బోర్న్ యూనివర్సిటీలో ప్రొఫెసర్లతో ఒక ట్రైనింగ్ క్లాస్, క్రికెట్ విక్టోరియాతో మరో ట్రైనింగ్ క్లాస్, భారతదేశ విద్యార్థులు ఆస్ట్రేలియా విద్యార్థుల మధ్య ఒక గెట్ టుగెదర్ నిర్వహించడం జరుగుతుందని హరీష్ బీసం చెప్పారు. ఈ శిక్షణ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. రియల్ మాడ్రిడ్ క్లబ్, కార్లోస్ ఆల్కరాజ్, క్రికెట్ విక్టోరియా, మెల్బోర్న్ యూనివర్సిటీ నుండి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం అంటే వాళ్లకి ఒక మంచి గుర్తింపు, జ్ఞాపకంగా ఇది వాళ్ళ జీవితంలో ఉంటుందని హరీష్ తెలిపారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ టూర్ లో విద్యార్థులకు ప్రయాణం టికెట్లు, వసతి, భోజనం అన్ని తామే అతి తక్కువ ఖర్చులో ఏర్పాటు చేస్తామని హరీష్ చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈమెయిల్ (registrations@hokangaroo.com.au) తమ పేర్లను నమోదు చేయించుకోవాలని చెప్పారు.

## ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు స్ఫూర్తిదాయకం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు అండగా నిలుస్తున్న ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్రకు డాక్టర్ వేములపల్లి సురేష్ ఐవీఎం సంస్థ ద్వారా గత దశాబ్ద కాలం పైగా చల్లపల్లి పరిసర గ్రామాల పేదలకు అందిస్తున్న సేవలు వివరించారు. కరోనా సమయంలో నియోజకవర్గంలో పేదలకు, ఫ్రంట్ లైన్ వారియర్లకు అందించిన సహాయ కార్యక్రమాలు వివరించారు. ఐవీఎం సురేష్ అందిస్తున్న సేవలు అపూర్వమని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కరుణ కుమార్ పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999